ఊరూరా హరితోత్సవం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితదినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. బావితరాలకు ఆక్సిజన్ అందాలంటే హరిత వనాలను పెంచాలన్నారు. మొక్కలు నాటడం మనందరం బాధ్యతగా తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో హరితహారం పేరుతో లక్షలాది మొక్కలు నాటి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


బయ్యారం: మొక్క నాటిన జెడ్పీ చైర్‌పర్సన్ బిందు


మరిపెడ: మొక్క నాటుతున్న చైర్మన్ సింధూర


దోర్నకల్: మొక్క నాటుతున్న చైర్మన్ వీరన్న


కేసముద్రం: అమీనాపురంలో ఎంపీపీ చంద్రమోహన్..


పెద్దవంగర: చిట్యాలలో ఎంపీపీ రాజేశ్వరి..


కొత్తగూడ: ఎంపీపీ విజయరూప్‌సింగ్..


మహబూబాబాద్ అర్బన్: అధ్యాపకులు, విద్యార్థులు..


నర్సింహులపేట: జయపురంలో ఎంపీపీ సుశీల


నెల్లికుదురు: మేచరాజుపల్లిలో ఎంపీపీ మాధవి


మహబూబాబాద్ రూరల్: హరితోత్సవంలో పల్గొన్న సర్పంచ్ సాయిలు, తదితరులు


గార్ల: మొక్క నాటుతున్న ఎంపీపీ శివాజీచౌహాన్


కురవి: ర్యాలీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


దంతాపల్లి: మొక్క నాటుతున్న ఎంపీపీ ఉమా మల్లారెడ్డి

క్లుప్తంగా

పేదల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



దోర్నకల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.2కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మోడరన్ ధోబీఘాట్ నిర్మాణ పనులకు బైపాస్ రోడ్డులోని బస్టాండ్ సమీపంలో సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పబ్లిక్ అండ్ హెల్త్ డీఈ నవీన్, ఏఈ హుస్సేన్, కౌన్సిలర్ బోరగల్ల శరత్, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.50లక్షలు చెల్లించాలి

కేసముద్రం: తమ పంటపొలాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పోతుందని, ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించాలంటూ ఇనుగుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కోమటిపల్లి, చిన్నముప్పారం, నారాయణపురం గ్రామ రైతులు సోమవారం నిరసన తెలిపారు. ఒక్కో ఎకరానికి రూ.50లక్షల పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చందు, కుమారస్వామి, చందర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకూ పోరాటం

దోర్నకల్: పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరు కొనసాగిస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో 292 సర్వే నంబర్ భూమిలో సోమవారం పార్టీ ఆధ్వర్యంలో జెండాలు పాతారు. అనంతరం డోర్నకల్‌లోని పలు ప్రాంతాలకు చెందిన మహిళలతో కలిసి జెండాలు పాతిన భూమిలో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, కె.ప్రభేష్, నాగెల్లి రమేష్, స్వామి, సాగర్, శరత్, నాగేందర్, జయమ్మ, శిరీష, అన్నపూర్ణ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: భారత విప్లవ ఉద్యమాన్ని, అవకాశవాదులను ఓడిస్తూ ప్రజాయుద్ధ పంథాను రూపొందించిన రూపశిల్పి డీవీ కృష్ణ అని ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం డీవీ కృష్ణ వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్న చంద్రన్న మాట్లాడుతూ.. ఈ నెల 22 నుంచి 26వరకు రాష్ట్ర వ్యాప్తంగా డీవీకే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు ఈ నెల 26వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంతాప సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి రవి, ప్రభాకర్, జగ్గన్న, వీరన్న, సూర్యం, రాకేష్, ఇరుగుఅనిల్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని సార్ స్వగ్రామం అక్కంపేట నుంచి మేడారం వరకు ఈనెల 21, 22 తేదీల్లో ప్రొఫెసర్ కొందడరాం సార్ ఆధ్వర్యంలో తెలంగాణ బచావో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జనసమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. యాత్రను విజయవంతం చేయాలన్నారు. నాయకులు ఆరుద్ర పరమాత్మ చారి, ఇరుగు మనోజ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..



పెద్దవంగర: కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఎవరూ అధైర్య పడొద్దు అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన తేలుకుంట్ల స్వరూప(24), పది నెలల కూతురు ఆధ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని చెప్పారు. సర్పంచ్ గాజుల శోభ, నాయకులు రామచంద్రయ్య శర్మ ఉన్నారు.

12రకాల సరుకులు ఇవ్వాలి

మహబూబాబాద్: 12రకాల సరుకుల పేదలకు ఉచితంగా అందించాలని పీవైఎల్ అధ్యక్ష, కార్యదర్శి ఇరుగు అనిల్, పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం సివిల్ సప్లై కార్యాయంలో వినతిపత్రం అందజేశారు. సరుకులు ఉచితంగా ఇవ్వకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, యాకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న జరిగే విద్య దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, అధ్యాపకులు పురస్కారాలు అందుకోనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు సోమవారం తెలిపారు. మానుకోట జిల్లా నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా బానోత్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్, ఉత్తమ అధ్యాపకులుగా మానుకోట ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి డాక్టర్ టి.యుగంధర్ వృక్షశాస్త్ర అధ్యాపకులు, రామా రత్నమాల తెలుగు అధ్యాపకులు, ఆర్.వేణుగోపాల్ భౌతికశాస్త్ర అధ్యాపకులు స్పెషల్ కంట్రిబ్యూషన్ అవార్డుకు ఎంపికైయ్యారని, అదేవిధంగా ఎ.కవిత అర్థశాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ నుంచి ఎంపికైయ్యారన్నారు. వీరికి నేడు మానుకోట జిల్లా కేంద్రంలోని బాలాజి గార్డెన్‌లో జరగనున్న విద్య దినోత్సవంలోకలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేస్తారన్నారు.

బిల్లులు ఇప్పించాలి

మహబూబాబాద్ అర్బన్: 3నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న కారు బిల్లులు ఇప్పించాలని చిన్నం భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట అద్దెకారు యజమాని చిన్నం భాస్కర్ పెండింగ్ బిల్లులు అందజేయాలని సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2015 నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కారు నడుపుతున్నానన్నారు. 3నెలలైన కారు బిల్లులు ఇవ్వకుండా, జూన్ 1 నుంచి తన కారు డీఈఓ ఎక్కడం లేదని, వాడడం లేదని దీని వలన పాత బిల్లులు, ఇవ్వకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా నష్టపోయి ఉపాధికి దూరమవుతున్నారన్నారు. కారు బిల్లులు ఇప్పించి తనకు న్యాయం చేయాలని కోరారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ నాటకం

- మాజీ మంత్రి బలరాంనాయక్

గూడూరు: దశాబ్ది ఉత్సవాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను నమ్మించే నాటకం ఆడుతున్నాడని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీహెచ్‌సీలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సహకరించిన సోనియాగాంధీకి మోసం చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. కొద్ది నెలల్లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సహకరించరని గ్రహించిన సీఎం, దశాద్ది ఉత్సవాలను అధికారులకు అప్పగించాడన్నారు. దీంతో పార్టీ కార్యకర్తల్లా అధికారులు ఉత్సవాలను నిర్వహిస్తుండగా, పార్టీ ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, ఎండి. యాకూపాష, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎలికట్టె వెంకన్నగౌడ్, బుల్లెట్ శంకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బలరాంనాయక్

పరామర్శ..

కేసముద్రం: మండలంలోని ధన్నసరి శివారు రేకుల తండాకు చెందిన బానోతు లక్ష్మి, కొత్తూరుకు చెందిన కేశవరెడ్డి, సోలతండాకు చెందిన బానోతు సోని ఇటీవల మృతిచెందారు. ఈమేరకు సోమవారం బలరాంనాయక్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశాడు.

అనుమతిలేని పాఠశాలపై చర్య తీసుకోవాలి

కేసముద్రం: అనుమతి లేకుండా మండల కేంద్రంలో నడుస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్య తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్.అశోక్‌స్టాలిన్ డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రంస్టేషన్‌లోని పాఠశాల ఎదుట ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతుల లేకుండా కార్పొరేట్ స్కూల్‌ల పేరుతో ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శరత్, సూర్యసారధి, మహేష్, నరేష్, సందీప్ పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు

గార్ల: చెరువులు, కుంటల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే సదరు వ్యక్తులపై శాఖాపరంగా చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఈ వంశీ హెచ్చరించారు. సోమవారం గార్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కొండలమ్మ చెరువు, గార్ల పెద్దచెరువులో ఇటీవల ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో జేసీబీ ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలకాలు చేపట్టి ఇటుక బట్టీలకు తరలిస్తూ ప్రజాధనానికి గండి కొడుతున్నారని ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు.

బీసీలందరికీ రూ.లక్ష రుణం ఇవ్వాలి

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

గంగారం: సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడికి పోయాయన్నారు. బీసీలోని అన్ని కులాలకు లక్ష రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 5లక్షలతో ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీలు సువర్ణ పాక సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్, జెడ్పీటీసీలు పులుసం పుష్పలత శ్రీనివాస్, ఈసం రమ సురేష్, కోఆప్షన్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

నెహ్రూసెంటర్: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మయ్య వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని, పేదల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆకుల లక్ష్మయ్య ఆశయ సాధన కోసం ముందుకు పోవాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుర్ర మహేష్, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, చాగంటి భాగ్యమ్మ, బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రతిభ

మహబూబాబాద్ అర్బన్: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 ఫలితాల్లో మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రభజనం సృష్టించారు. తక్షశిలలో చదివిన పూర్వ విద్యార్థులు బి.భరత్ కుమార్ ఆల్ ఇండియా స్థాయిలో 14 వ ర్యాంక్, సీఆర్‌ఎల్‌వి భాగంలో ఎం.విజేందర్ 319వ ర్యాంక్ సాధించారని తక్షశిల హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్.దమోందర్‌రెడ్డి, సెక్రటిరీ బి.మల్లారెడ్డి, ప్రిన్సిపాల షిజోకొరియాస్ సోమవారం తెలిపారు. వర్సటైల్ హై స్కూల్ పూర్వ విద్యార్థి గుగులోత్‌విశాల్ ఆల్ ఇండియా ఎస్టీ క్యాటగిరిలో 66 వ ర్యాంక్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఖలీద్‌పాషా తెలిపారు. విద్యార్థులను అభినందించారు.



విద్యార్థిని సత్కరిస్తున్న పాఠశాల బృందం

గూడూరు: మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ధారావత్ శివాజీ ఎస్టీ కేటగిరిలో 438వ ర్యాంకు సాధించారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు


కేసముద్రం: వేడుకల్లో పాల్గొన్న నాయకులు


పెద్దవంగర: అవుతాపురంలో..


నెల్లికుదురు: శ్రీరామగిరి గ్రామంలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న నాయకుడు మురళీనాయక్

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పలు చోట్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

- మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు /బయ్యారం/కేసముద్రం/గార్ల/పెద్దవంగర

సంక్షిప్త సమాచారం

చెక్కుల పంపిణీ

పెద్దవంగర: దళితుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్నమనేని శ్రీనివాస్, దొంగరి శంకర్, జైసింగ్, తదితరులు పాల్గొన్నారు.

గడువు తేదీ పెంచాలి

గార్ల: బీసీ కులాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాల గడువు తేదీని పెంచాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిప్రసాద్, పెద్దవెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీడీ శర్మ జయంతి

కొత్తగూడ: ఆదివాసీ చట్టాల రూపకల్పణలో క్రియాశీలక పాత్ర పోశించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బ్రహ్మదేవ్ శర్మ జయంతిని తుడుందెబ్బ ఆధ్వర్యలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు, ప్రభాకర్, సతీష్, నరేష్, మహేష్, లక్ష్మిపతి పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

గూడూరు: మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం పలు కేసులలో పట్టుబడిన వాహనాల వేలంపాట నిర్వహించనున్నట్లు సీఐ ఎస్.భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో రెండు అశోకలేలాండ్ గూడ్స్ క్యారియర్‌లు, ఒక కారు, బొలెరో, 2 ఆటోలు, ద్విచక్రవాహనాలు ఉన్నాయని, నిబంధనల ప్రకారం వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: పట్టణ రజక సంఘం నూతన కమిటీని సోమవారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లొంక శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా చింతల మధుకర్, ప్రధాన కార్యదర్శిగా సట్ల చంటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా చింతల సందీప్, సహాయ కార్యదర్శులుగా లొంక యాకయ్య, చింతల వెంకన్న, ప్రచార కార్యదర్శింగా పైండ్ల మనోజ్, మడిపెద్ది ప్రవీణ్, గౌరవ సలహాదారులుగా పైండ్ల వెంకటయ్య, మడిపెద్ది రాజమౌళి నియమితులయ్యారు.

విద్యార్థుల ప్రతిభ

దోర్నకల్: మోడల్ స్కూల ప్రవేశ పరీక్షలో చిలుకోడు ఎంపీపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కొద్దిరోజుల క్రితం మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఎంపీపీఎస్ 11మంది అర్హత సాధించి సోమవారం అడ్మిషన్ పొందారు. హెచ్‌ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయురాలు రజినిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను అభినందించారు.

బోనస్ డబ్బులు చెల్లించాలి

గంగారం: తునికాకు సేకరణకు సంబంధించిన 2016 నుంచి 2022 వరకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని భారత రైతు కూలీ సంఘం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పుల్లన్న, బూర్క వెంకటన్న డిమాండ్ చేశారు. డలంలో ఫారెస్టు కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

హక్కు పత్రాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌దే



గూడూరు: తెలంగాణ రాకముందే అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చిన ఘనత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ కొనియాడారు. మండలంలోని మట్టెవాడలో సోమవారం ఉపాధి హామీ పనుల వద్ద ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్టె వెంకన్న, అర్రెం వీరస్వామి, గోపగాని మహేందర్‌గౌడ్, హెచ్.శివ, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగింత

నెల్లికుదురు: పోగొట్టుకున్న సెల్‌ఫోన్ గుర్తించి బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. సోమవారం ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన గుండె పాక మధు ఈనెల 11న రాత్రి నెల్లికుదురు నుంచి తన గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మధ్యలో జేబులోంచి సెల్ ఫోన్ జారి పోయిందన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌లో కానిస్టేబుల్ సోమలింగం కేసు నమోదు చేసి పోయిన సెల్ గుర్తించి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు.